దివ్యాంగులకు పెన్షన్ పెంపుపై హర్షం

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగులు, నేతలు



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు, ఎమ్మెల్యే ముఠా గోపాల్



పాలాభిషేకం చేస్తున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు

కవాడిగూడ: దేశంలో ఎక్కడాలేని విధంగా దివ్యాంగులకు నెలకు రూ.4116 పెన్షన్ ఇస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడం అభినందనీయమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. రూ.3016 నుంచి రూ.4116లకు పెంచే పెన్షన్ వచ్చే నెల నుంచే అమలులోకి వస్తుందని సీఎం ప్రకటించడంపై బీఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కవాడిగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఇందిరా పార్కు చౌరస్తాలో ఎమ్మెల్యే దివ్యాంగులతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం కేసీఆర్ నిరుపేద ప్రజలు, దివ్యాంగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆసరా పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, రైతుబంధు, రైతుబీమా, కంటి వెలుగు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సాగునీరు, మిషన్ భగీరథ పథకం కింద ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత పాలకులు ఎన్నికల్లో ఓటుబ్యాంకుగా ఓటర్లను వాడుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్‌యాదవ్, సాయికృష్ణ, బీఆర్ఎస్ నగర నాయకులు రాంచందర్, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, రాజశేఖర్‌గౌడ్, కిరణ్, జమలుద్దీన్, కృష్ణ, మధు, విఠల్, శ్రీహరి, ప్రవీణ్‌గౌడ్, సత్యనారాయణ, బాలకృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో..

అంబర్‌పేట: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన చేస్తున్నారని బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుపరిపాలన, దివ్యాంగులకు పెన్షన్ పెంచినందుకు శనివారం ఛే నెంబరు చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎడ్ల సుధాకర్‌రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పేదింటికి తెలంగాణ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.

◆ బాగ్‌అంబర్‌పేటలో మాజీ కార్పొరేటర్ పద్మావతిరెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన దినోత్సవం జరిగింది. డీడీ కాలనీలో జలమండలి అధికారులు, సిబ్బందిని ఆమె సత్కరించారు. బీఆర్ఎస్ నాయకులు గిరిధర్‌గౌడ్, మహేందర్, హబీబ్, ఎం ఎస్.రెడ్డి, అవినాష్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం కేసీఆర్..

ముషీరాబాద్: దివ్యాంగుల పెన్షన్ వచ్చే నెల నుంచి వేయి రూపాయలు పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడంతో ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దీనికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహ, ముదిగొండ మురళీ, నవీన గజ్జల సూర్యనారాయణ, రాజుచారి, శ్రవణ్, జ్ఞానేశ్వర్‌గౌడ్, ప్రవీణ్, సునీల్, అమర్, మున్నా, మంజుల, భాగ్యలక్ష్మి, తులసీ, మహేశ్వరి, గోరఖ్‌నాథ్ తదితరులున్నారు.



రాంనగర్‌చౌరస్తాలో..

బీజేపీ ఓబీసీ మోర్చా జాయింట్ కన్వీనర్‌గా లక్ష్మణ్

కవాడిగూడ: బీజేపీ ఓబీసీ మోర్చా ముషీరాబాద్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్‌గా కవాడిగూడ దోమలగూడ తాళ్లబస్తీకి చెందిన డి.లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నియామకాన్ని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ప్రకటించి శనివారం డి.లక్ష్మణ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఓబీసీలకు జరుగున్న అన్యాయాలను గడపగడపకు వివరించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఓబీసీలకు జరుగుతున్న అన్యాయాలపై అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మహంకాళీ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, ముషీరాబాద్ ఓబీసీ కన్వీనర్ ఎం.రమేష్‌రాం, ఎస్సీ మోర్చా ముషీరాబాద్ కన్వీనర్ పరశురాం, ఓబీసీ మోర్చా నాయకులు ఉమేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

అంబర్‌పేట: శిరిడి సాయిబాబా ఆలయ మొదటి వార్షికోత్సవం వైభవంగా జరిగింది. శనివారం గోల్నాక అన్నపూర్ణనగర్‌లో ఉన్న ఆలయ వార్షికోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, హోమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరుకాగా.. వారిని నిర్వాహకులు ప్రత్యేకంగా స్వాగతించి సత్కరించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, ప్రతినిధులు నాగరాజ్‌గౌడ్, నర్సింహ, రామస్వామి, నరేందర్, సుధాకర్, కృష్ణ తదితరులున్నారు.



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

'అపకర్మల పెద్దసత్రం' ప్రారంభం



కాచిగూడలో అపరకర్మల పెద్దసత్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్.గోపాల్‌రావు

కాచిగూడ: అపరకర్మల కోసం కాచిగూడలోని హిందూ శ్మశానవాటిక వద్ద ఏర్పాటు చేసిన పెద్దసత్రాన్ని శ్మశానవాటిక ప్రబంధక సమితి అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరంలో హిందూ సాంప్రదాయాల ప్రకారం మరణానంతరం నిర్వహించుకునే అపరకర్మల కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లతో అత్యాధునిక వసతులతో పెద్దసత్రం పునర్నిర్మాణం చేపట్టామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అశోక్‌కుమార్ రిటైర్డ్ ఐఏఎస్, రాజ్‌కుమార్‌విగ్, రాజేందర్ పటేల్‌గౌడ్, వీరస్వామి, విజయ్‌కుమార్, సాయిగిరిధర్, నందకిషోర్‌యాదవ్, రతన్ విద్యాసాగర్, సత్యనారాయణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'బీసీ బంధు' దరఖాస్తు గడువును పొడిగించాలి



ఎంబీ కిశోర్‌కుమార్

నల్లకుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు (చేతి, కులవృత్తులు) దరఖాస్తు గడువును పొడిగించాని బీజేపీ ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యదర్శి ఎంబీ. కిశోర్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లబ్దిదారుల ఎంపికకు కులధ్రువీకరణ పత్రంతో పాటు ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేసిన ప్రభుత్వం దరఖాస్తు చేసుకునేందుకు సరైన సమయం ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఆదాయ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఆ దరఖాస్తుల పరిశీలన పూర్తై సర్టిఫికెట్ జారీ కావడానికి 10 నుంచి 15 రోజుల సమయం పడుతుందన్నారు. అలాంటిది ఈనెల 20 లోగా లబ్దిదారులు ఎలా దరఖాస్తు చేసుకుంటారని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీ జాబితాలో 112 కులాలు ఉండగా.. తొలివిడతలో కొన్ని చేతి, కుల వృత్తిదారులకే బీసీబంధును పరిమితం చేయడంలో ఆంతర్యమేంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీసీలను మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఆడుతున్న కొత్త నాటకమని కిశోర్‌కుమార్ విమర్శించారు.

క్లుప్తంగా

లోక్ అదాలత్‌తో 51 కేసులు పరిష్కారం

చిక్కడపల్లి: జాతీయ లోక్ అదాలత్‌తో చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న పలు కేసులు పరిష్కారమయ్యాయి. స్టేషన్‌కి చెందిన 51 కేసులలో ఇరు పక్షాలు శనివారం లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకున్నారని స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్ వివరించారు.

సమష్టి కృషితోనే శాంతి భద్రతల పరిరక్షణ



పోలీసు సిబ్బందికి వీడ్కోలు పలుకుతున్న ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణరాజు

కాచిగూడ: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సమష్టిగా వ్యవహరించి నేరాల నియంత్రణకు సహకారం అందించాలని కాచిగూడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణ రాజు అన్నారు. కాచిగూడ పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై వెళ్తున్న 32 మంది ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను అభినందించి శనివారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసుల పాత్ర కీలకమని సమాజంలో ప్రతి ఒక్కరితో మంచిగా ఉంటూ శాంతి భద్రతలను పోలీసులు కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే వారితో పనిఒత్తిడి ఉన్నప్పటికీ మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. అడ్మిన్ ఎస్సై హెచ్.నరేష్, సురేష్ తదితరులున్నారు.

ఐఏఎస్ అకాడమీ స్కాలర్‌షిప్ టెస్ట్

చిక్కడపల్లి: సివిల్స్ సర్వీసెస్ పరీక్షల కోసం సన్నద్ధమయ్యే అభ్యర్థులకు శరత్‌చంద్ర ఐఏఎస్ అకాడమీ నిర్వహించే స్కాలర్‌షిప్ టెస్ట్‌లో మెరుగైన మార్కులు సాధించిన అభ్యర్థులలో ముగ్గురికి ఉచితంగా కోచింగ్, మిగతావారికి 50 శాతం వరకు స్కాలర్‌షిప్ ఇస్తామని అకాడమీ డైరెక్టర్ తోట శరత్‌చంద్ర వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర వెనుకబడిన విద్యార్థులకు కూడా ప్రత్యేక స్కాలర్‌షిప్ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సివిల్స్ సాధనే లక్ష్యంగా ఉన్న విద్యార్థులకు చేయూతనివ్వాలని నిర్ణయించామన్నారు. ఈరోజు ఉదయం 10గంటలకు అశోక్‌నగర్‌లోని తమ ఇనిస్టిట్యూట్‌లో పరీక్ష జరుగుతుందని అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ఫుట్‌పాత్‌పై పెయింటర్ మృతి

కాచిగూడ: తాగుడుకు బానిసైన ఓ పెయింటర్ మృతి చెందిన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏఎస్సై షేక్ ఇలియాస్ తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్‌కు చెందిన సుందర్‌రాజ్ కుమారుడు జాన్ (35) పెయింటర్. కాగా గత కొంతకాలంగా మద్యానికి బానిసైన అతడు శనివారం మద్యం సేవించి కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్‌పై మృతి చెందాడు. మృతదేహాన్ని కాచిగూడ పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

రైల్లో సెల్‌ఫోన్లు చోరీ..

కాచిగూడ: రైల్లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికురాలి ఫోన్లను దుండగులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతిలోని తిరుచనపల్లి ప్రాంతానికి చెందిన సుబ్బయ్య కుమారుడు జాన భార్గవ్ (30) కాచిగూడ నుంచి ఎల్లంకి రైల్వేస్టేషన్ మీదుగా ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణిస్తుండగా.. కురుమూర్తి రైల్వే స్టేషన్‌లో భార్గవ్ బ్యాగులో ఉన్న సెల్‌ఫోన్ కనిపించలేదు. శనివారం కాచిగూడ రైల్వే పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మార్షల్‌ఆర్ట్స్ ఆత్మవిశ్వాసానికి దోహదం



కరాటే బెల్ట్ ప్రదానోత్సవంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

అంబర్‌పేట: మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు దోహద పడుతుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. శనివారం సీఈ కాలనీ గ్రౌండ్‌లో కరాటేలో శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు బెల్ట్ ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డితో కలిసి చిన్నారులకు సర్టిఫికెట్లు, బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కరాటే మాస్టర్ ఖలీల్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనివాస కల్యాణోత్సవం

ముషీరాబాద్: ముషీరాబాద్‌లో మహంకాళీ దేవాలయ కమిటీ, ఎక్స్ అఫీసియో మెంబర్ చంద్రమౌళి, శ్రీహరిహర సంస్థ సంయుక్తాధ్వర్యంలో ఇంటింటా శ్రీనివాస కల్యాణ మహోత్సవంలో భాగంగా శనివారం స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పట్టువస్త్రాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మహంకాళి దేవాలయ కమిటీ చైర్మన్ ఎయిర్‌టెల్ రాజు, గౌరీశంకర ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్‌చారి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డి.శివముదిరాజ్, భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై వైద్య సిబ్బందికి అవగాహన



సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న టీటీఐ ఏసీపీ శంకర్‌రాజు

కాచిగూడ: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్‌రాజు పిలుపునిచ్చారు. శనివారం కాచిగూడలోని టీఎక్స్ ఆసుపత్రి వైద్య సిబ్బందికి ట్రాఫిక్‌రూల్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. టీటీఐ ఎస్సై జ్యోతి, వెంకటప్రసాద్, చక్రధర్ తదితరులు హాజరయ్యారు. ఏసీపీ మాట్లాడుతూ.. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న కారణంగా ఎందరో ప్రమాదానికి గురవుతున్నారని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించడంల వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రాంగ్‌రూట్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్ ప్రమాదాలు జరిగిన ఘటనలను ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల తమతో పాటు పక్కవారు కూడా ప్రమాదాల బారిన పడతారని హెచ్చరించారు. 18 ఏళ్లు నిండిన యువత డ్రైవింగ్ లైసెన్స్ పొంది వాహనం నడపాలని సూచించారు. ప్రతి వాహనానికి ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ అవసరమని చాలా సందర్భాల్లో ఈ మూడింటి ఉపయోగం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, నర్సులు, సిబ్బంది సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఆసుపత్రి హెడ్ వి.దిలీప్‌రెడ్డి, డాక్టర్ ప్రశాంత్, నర్సింగ్, తాహేర్క్ష, పద్మలత, డాక్టర్ స్వరూప్ తదితరులున్నారు.

స్వచ్ఛంద సంస్థలు పేదలకు చేయూతనివ్వాలి



సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపీ వివేక్

కాచిగూడ: సమాజంలో పేద ప్రజలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకురావాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ జి.వివేక్ పిలుపునిచ్చారు. శనివారం గోల్నాక డివిజన్ హారాస్‌పెంటలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం పైఅంతస్తులో నిర్వహిస్తున్న ఉచిత వైద్యకేంద్రం, ఫిజియోథెరఫీ సెంటర్, మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం, మెహింది డిజైనింగ్, బ్యూటీషియన్, యోగా తదితర విభాగాల్లో ఉచితసేవలను అందిస్తున్న నిర్వాహకులు, ఆలయ కమిటీ చైర్మన్ ఎస్.గోపాల్‌రావును ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కమిటీసభ్యులు ఐకమత్యంతో చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. సామాజిక సేవలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని ఎంత సంపాదించినా రాని ఆనందం పేదరికంలో మగ్గుతున్న వారికి చేయూతను అందించడంలోనే ఉంటుందన్నారు. కమిటీ ప్రతినిధులు రాజ్‌కుమార్ విగ్, రాజేందర్‌పటేల్, వీరస్వామి, విజయ్‌కుమార్, సాయిగిరిధర్, నందకిషోర్‌యాదవ్, గోవింద్‌సింగ్, మేనేజర్ కుమార్, యాదయ్య తదితరులున్నారు.

పార్టీ అభివృద్ధికి పనిచేసే వారికి తగిన గుర్తింపు



ఎర్రం శ్రీనివాస్‌గుప్తాను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి: బీఆర్ఎస్ పార్టీకోసం పనిచేసే కార్యకర్తలకు తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శనివారం గాంధీనగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, డివిజన్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా పార్టీకోసం విశేషంగా కృషి చేయడంతో పాటు సభ్యత్వ నమోదులో చురుకుగా పాల్గొన్నారన్నారు. దీనికి ఆయనను క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందించారు. ఎం.బీ.కృష్ణ, నరేష్, భాస్కర్, చందు, జీవై.గిరి, రామచందర్ తదితరులున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



చిక్కడపల్లి: నాయికాభినయంపై ఈ నెల 17,18 తేదీల్లో శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషానిలయంలో వర్క్‌షాప్ జరుగుతుందని నవ్యనాటక సమితి అధ్యక్షుడు వేమరాజు విజయ్‌కుమార్, సమన్వయకర్తలు సుధామాల, రేణుకాప్రభాకర్ ప్రకటించారు. ప్రముఖ నాట్యగురు కళాకృష్ణ ఆధ్వర్యంలో జరిగే వర్క్‌షాప్‌కు సంబంధించిన పోస్టర్‌ను అకౌంట్స్ ఉప సంచాలకులు వసుధర శనివారం ఆవిష్కరించారు. కళకు శాస్త్రం, సంప్రదాయం రెండు కళ్లలాంటివని వీటికి ప్రతిభ సృజన తోడైతే ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. కళాకృష్ణ ముఖత, నాయికాభినయం నేర్చుకునేందుకు యువకళాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాణీరమణ, గోదాలక్ష్మి, సాత్వికాపెన్నా, స్నేహ పాల్గొన్నారు.

పరిహారం చెల్లించకుండా ఇళ్లు కూల్చడం సరికాదు



బాధితులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్

చిక్కడపల్లి: హుస్సేన్‌సాగర్ నాలా వెంట ఉన్న సబర్మతీనగర్ బస్తీ ఇళ్లను నష్టపరిహారం చెల్లించకుండా కూల్చివేసి పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ హెచ్చరించారు. నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ క్రమంలో నిర్మంచిన దానికంటే ఎక్కువగా ఇళ్ల కూల్చివేతను కార్పొరేటర్ తీవ్రంగా ఖండించారు. తమ ఇళ్లను జీహెచ్‌ఎంసీ ఇరిగేషన్ విభాగం అధికారులు కూల్చేస్తున్నారని స్థానికుల ఫిర్యాదుతో శనివారం కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్, బీజేపీ నేతలతో కలిసి హుటాహుటీనా బస్తీకి చేరుకుని కూల్చివేత నిర్వహించే ప్రాంతాన్ని స్థానిక బస్తీ బాధితులతో కలసి పరిశీలించారు. చిన్నపాటి ఇళ్లను మరికొంత భాగం కూల్చివేయడాన్ని ఆమె ఖండించారు. ఇళ్లలోని కొంతభాగం కూల్చే పరిస్థితి వస్తే బాధితులకు నష్టపరిహారం చెల్లింపు లేదా డబుల్‌బెడ్రూం ఇళ్లను మంజూరు చేసి పట్టాలు అందించాకే ఇళ్లను కూల్చాలన్నారు. బీజేపీ నాయకులు ఎం.ఉమేష్, లక్ష్మణ్‌యాదవ్, రహమాత్‌అలీ, స్థానికులు హరికృష్ణ, హఫీజ్, గిరి, చాంద్‌పాషా, సఫియాబేగం, ఈరమ్మ, సంధ్య, రాణి, సోనమ్మ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కాచిగూడ: ముషీరాబాద్, గాంధీనగర్‌కు చెందిన వీరమల్ల చంద్రశేఖర్ గతకొంత కాలంగా కాలేయ వ్యాధితో బాధపడుతూ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. స్పందించిన వీబీజీ ఫౌండేషన్ అతడి వైద్య ఖర్చుల కోసం శనివారం వ్యవస్థాపకులు మడిపడిగ రాజు ఆధ్వర్యంలో ఫౌండేషన్ ప్రతినిధులు రూ.3 లక్షలు బాధితుడి కుటుంబసభ్యులకు అందజేశారు. దాతలెవరైనా సాయం చేయాలనుకుంటే సెల్: 6300926453ను సంప్రదించాలని కోరారు.

'ఓటుబ్యాంకు రాజకీయాలకు చరమగీతం పాడుదాం'



మాట్లాడుతున్న రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్: ఓటు బ్యాంకు రాజకీయాలకు చరమ గీతం పాడుదామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్కా కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్‌లకు రాయితీ రుణాల కోసం 8 ఏళ్ల క్రితం 5,77,000 ల మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి తక్షణమే రాయితీ రుణాలిచ్చి ఉపాధి కల్పించాలని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. బీసీ మంత్రులు, ఎమ్మెల్యే దీనిపై మౌనం వీడి బీసీబంధు అమలు చేసేలా సీఎం కేసీఆర్‌పై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికలప్పుడే బీసీలు గుర్తుకొస్తారని వచ్చే ఎన్నికల్లో జనాభా దమాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీ, పార్లమెంట్, స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మరోసారి అధికారమే లక్ష్యంగా లక్ష రూపాయల సాయం పేరుతో కొన్ని బీసీ కులాలకు రుణాలిస్తున్నట్లు ప్రకటించి బీసీలను విడదీసే కుట్రతో ఓటుబ్యాంకు రాజకీయాలకు తెరలేపిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి బీసీ కుటుంబానికి రూ.10 లక్షలకు తగ్గకుండా 100 శాతం రాయితీ రుణాలిచ్చి ఉపాధి కల్పించాలన్నారు. బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్కా కృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్, వెంకటేష్ యాదవ్, హేమంత్, చరణ్ తదితరులున్నారు.